కుల్వంత్‌రాయి

ఓంశ్రీసాయిరాం

మీరందరూ ఎట్టి శ్రమలు లేక, ఎండలకు, వానలకు పాల్పడక ఈవిధమైన భవనమును నిర్మింపగలిగాము. ఇలాంటి భవనమునకు హృదయపూర్వకంగా ఎంతో ప్రేమతో, ఎంతో శ్రద్ధతో, ఎంతో భక్తితో ఒక వ్యక్తి మాత్రమే దీనిని నిర్మింపగలిగాడు. ఇతనికి హార్ట్ ఎటాక్ వచ్చింది. ఢిల్లీ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో ఆపరేషను జరిగింది. కాని, ప్రమాద పరిస్థితి ఏర్పడింది. అలాంటి రిస్థితిలో అమెరికాకుగాని లండనుకుగాని తీసుకుపోవాలని ప్రయత్నించారు. కాని, కదిలే పరిస్థితి కాదు. తణమే నేను వద్దని ఫోన్ చేయించాను. ప్రతి వారము రావటము, చూడటము. ఈవిధమైన శ్రద్ధాభక్తులతో రెండుకోట్ల ఖర్చుతో, అందచందములతో అనుకూలమైన రీతిలో అమర్చగలిగాడు. అతనే కుల్వంత్‌రాయ్. అతను మీకు తెలిసి ఉండవచ్చు. ప్రపంచములో గొప్ప శ్రీమంతుడు స్వరాజ్‌పాల్. అతని సోదరి ఇతని భార్య. అందరికి త్యాగభావము రాదు. ధనవంతులు లోకములో ఎంతమంది లేరు. కాని, అందరికీ రాదు. అతనికి త్యాగభావము వచ్చింది. త్యాగభావము ఒక అదృష్టమే. ఎన్ని జన్మల పుణ్యమో త్యాగభావము రావటం. త్యాగేనైకే అమృతత్త్వ మానసుః. ఇలాంటి త్యాగపురుషులకు భారతదేశములో కొదువ లేదు. మన శక్త్యానుసారం ఎవరికైనా, ఎక్కడైనా త్యాగం చేయటం చాలా గొప్పతనము. కనుకనే, ఈ భవనమునకు 'సాయికుల్వంత్' అని పేరు పెట్టాము.

ఈ పవిత్రమైన భవనము కుల్వంత్‌రాయ్ కట్టాడు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాడు. నా విషయము నేను చెబుతున్నాను. నేను కుల్వంత్‌రాయ్‌ని కట్టమని చెప్పలేదు. కాని, అతని హృదయములో ఈ సద్భావం ఆవిర్భవించి తానే కట్టాడు. ఈవిధమైన సంకల్పములు జన్మాంతర సుకృతము వలన లభిస్తుంటాయి. ఇక్కడ కట్టాడే అని అసూయ పడేవారు కూడా ఉంటారు. వారి ఖర్మ వారిది. వీరి అదృష్టము వీరిది. ఎవరైనా సరే గుడ్ వర్క్‌ను గాడ్ వర్క్‌గా భావించాలి. ఈనాడు కుల్వంత్‌రాయ్ ఈవిధంగా కట్టడం వలన సాయిసంస్థలకు ఎంతో ఉపకారమైంది. తాను అనుభవిస్తున్నాడా? పదిమందికోసం చేసినటువంటిది. ప్రతి శ్రీమంతునకి ఈవిధమైన త్యాగభావము రావాలి.

సాయికుల్వంత్

09.07.1995.